ChimataMusic.com
Patha Patala Parnasala

# మనసే జతగా పాడిందిలే.. తనువే లతలా ఆడిందిలే

చిత్రం: నోము (1974)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: సత్యం

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

మనసే జతగా పాడిందిలే.. తనువే లతలా ఆడిందిలే

మనసే జతగా పాడిందిలే.. తనువే లతలా ఆడిందిలే

ఈ వేళలో ఎందుకో!

ఆ..ఆఆ.అ..

ChimataMusic.com

మనసే జతగా పాడిందిలే.. తనువే లతలా ఆడిందిలే

ఈ వేళలో ఎందుకో! ఓఓఓ..ఓ

Patha Patala Parnasala

చరణం 1:

ఈ గిలిగింత.. సరికొత్త వింత ఏమన్నదీ?

పూచే పరువం.. పులకించు తరుణం ఇపుడన్నదీ!

ఏ..ఏ.హె..హే.. ఈ గిలిగింత.. సరికొత్త వింత ఏమన్నదీ?

పూచే పరువం.. పులకించు తరుణం ఇపుడన్నదీ!

అందుకే ఓ చెలీ.. అందుకో కౌగిలీ.. ఓ చెలీ

ఏ..హె హే.. మనసే జతగా పాడిందిలే.. తనువే లతలా ఆడిందిలే

ఈ వేళలో ఎందుకో! ఓఓఓ..ఓ

ఓ..ఓఓ ఓ.. మనసే జతగా పాడిందిలే.. తనువే లతలా ఆడిందిలే

ఈ వేళలో ఎందుకో! ఓఓఓ..ఓ

చరణం 2:

నింగిని తాకే నీలాల మేఘం ఏమన్నదీ?

నీ కొంగును మించిన అందాలు తనలో లేవన్నదీ!

ఆ..ఓ..హో.. నింగిని తాకే నీలాల మేఘం ఏమన్నదీ?

నీ కొంగును మించిన అందాలు తనలో లేవన్నదీ!

ఓ.. అందుకే ఓ ప్రియా.. అందుకో పయ్యెద.. ఓ ప్రియా..

ఏ..హె హే.. మనసే జతగా పాడిందిలే.. తనువే లతలా ఆడిందిలే

ఈ వేళలో ఎందుకో!

ChimataMusic.com

ఓ..ఓఓ ఓ.. మనసే జతగా పాడిందిలే.. తనువే లతలా ఆడిందిలే

Patha Patala Parnasala

ఈ వేళలో ఎందుకో!